బి.ఏ., బి.కాం., బి.యస్‌సి., తదితర ప్రోగ్రాములు

అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్-1

## కోర్సు-1 : ప్రాచీన తెలుగు కవిత్వం

యూనిట్ల సంఖ్య:5 పీరియడ్ల సంఖ్య:60

- **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ప్రాచీన తెలుగుసాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగుసాహిత్యంలో ఆదికవి నన్నయ కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాజనీతి విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు.

2. శివకవుల కాలంనాటి మతపరిస్థితులను, భాషావిశేషాలను గ్రహిస్తారు. తెలుగు నుడికారం, సామెతలు, లోకోక్తులు మొదలైన భాషాంశాల పట్ల పరిజ్ఞానాన్ని పొందగలరు.

3. తిక్కన భారతంనాటి మత, ధార్మిక పరిస్థితులను, తిక్కన కవితాశిల్పాన్ని, నాటకీయతను అవగాహన చేసుకోగలరు.

4. ఎఱ్ఱన సూక్తివైచిత్రిని, ఇతిహాస కవిత్వంలోని విభిన్న రీతులపట్ల అభిరుచిని పొందగలరు. శ్రీనాథుని కాలం నాటి కవితావిశేషాలను, మొల్ల కవితా విశిష్టతను గుర్తించగలరు.

5. తెలుగు పద్యం స్వరూప-స్వభావాలను, సాహిత్యాభిరుచిని పెంపొందించుకుంటారు. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాన్ని, రచనలో మెళకువలను గ్రహించగలరు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# పాఠ్య ప్రణాళిక

యూనిట్-I

రాజనీతి - నన్నయ

మహాభారతం-సభాపర్వం-ప్రథమాశ్వాసం-(26-57 పద్యాలు)

యూనిట్-II

మధురమైత్రి - బమ్మెర పోతన

శ్రీమదాంధ్ర మహాభాగవతము - దశమ స్కంధము -

ఉత్తరభాగము-(965-994 పద్యాలు)

ధౌమ్య ధర్మోపదేశము - తిక్కన

మహాభారతం-విరాటపర్వం-ప్రథమాశ్వాసం-(116-146) పద్యాలు

యూనిట్-IV

పలనాటి బెబ్బులి - శ్రీనాథుడు (పలనాటి వీరచరిత్ర-ద్విపద కావ్యం పుట 108-112
'బాలచంద్రుడు భీమంబగు సంగ్రామం బొనర్చుట.. (108)..
..... వెఱగంది కుంది' (112) సం. అక్కిరాజు ఉమాకాంతం
ముద్రణ.వి.కె.స్వామి, బెజవాడ 1911.

యూనిట్-V

సీతారావణ సంవాదం - మొల్ల

రామాయణము-సుందరకాండము-(40-87 పద్యాలు)

✦వ్యాకరణం

సంధులు: ఉత్వ, త్రిక, ద్రుతప్రకృతిక, నుగాగమ,ద్విరుక్తటకారాదేశ, యణాదేశ, వృద్ధి, శ్చుత్వ, జశ్త్వ, అనునాసిక సంధులు.

సమాసాలు: అవ్యయీభావ, తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

అలంకారాలు:

అర్థాలంకారాలు : ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, అర్థాంతరన్యాస, అతిశయోక్తి.

శబ్దాలంకారాలు : అనుప్రాస (వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస లాటానుప్రాస, అంత్యానుప్రాస)

ఛందస్సు

వృత్తాలు: ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము;

జాతులు : కందం, ద్విపద; ఉపజాతులు : ఆటవెలది, తేటగీతి, సీసం మరియు ముత్యాలసరాలు

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

## బి.ఏ., బి.కాం., బి.యస్‌సి., తదితర ప్రోగ్రాములు

**అంశం: జనరల్ తెలుగు** **సెమిస్టర్-2**

## కోర్సు-2 : ఆధునిక తెలుగు సాహిత్యం

యూనిట్ల సంఖ్య: 5

పీరియడ్ల సంఖ్య: 60

---

✦ అభ్యసన ఫలితాలు:-

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాష ప్రభావం కారణంగా తెలుగులో వచ్చిన ఆధునిక సాహిత్యాన్ని, దాని విశిష్టతను గుర్తిస్తారు.
2. సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియలైన "వచన కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ" లపై అవగాహన పొందుతారు.
3. భావకవిత, అభ్యుదయ కవితాలక్ష్యాలను గూర్చిన జ్ఞానాన్ని పొందుతారు.అస్తిత్వవాద ఉద్యమాలపుట్టుకను, ఆవశ్యకతను గుర్తిస్తారు.
4. కథాసాహిత్యం ద్వారా సామాజిక చైతన్యాన్ని పొందుతారు. సిద్ధాంతాల ద్వారా కాకుండా, వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారా సిద్ధాంతాన్ని సమీక్షించగలరు.
5. ఆధునిక తెలుగు కల్పనాసాహిత్యం ద్వారా సామాజిక, సాంస్కృతిక,రాజకీయ చైతన్యాన్ని పొందుతారు.



Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

## పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I : ఆధునిక కవిత్వం**

1. ఆధునిక కవిత్వం- పరిచయం
2. కొండవీడు - దువ్వూరి రామిరెడ్డి
   ('కవికోకిల' గ్రంధావళి-ఖండకావ్యాలు-నక్షత్రమాల సంపుటి నుండి)
3. దేశచరిత్రలు - శ్రీరంగం శ్రీనివాసరావు - మహాప్రస్థానం కవితా సంపుటి నుండి
4. 'తాతకో నూలుపోగు' - బండారు ప్రసాదమూర్తి ('కలనేత' కవితాసంపుటి నుండి)

**యూనిట్-II : కథానిక**

5. తెలుగు కథానిక - పరిచయం
6. భయం (కథ) - కాళీపట్నం రామారావు
7. స్వేదం ఖరీదు....? - (కథ) - రెంటాల నాగేశ్వరరావు

**యూనిట్-III : నవల**

8. తెలుగు 'నవల' - పరిచయం
9. రథచక్రాలు (నవల) - మహీధర రామ్మోహన రావు (సంక్షిప్త ఇతివృత్తం మాత్రం)
10. రథచక్రాలు (సమీక్షా వ్యాసం) - డా॥ యల్లాప్రగడ మల్లికార్జునరావు

**యూనిట్-IV: నాటకం**

11. తెలుగు 'నాటకం' - పరిచయం
12. యక్షగానము (నాటిక) - ఎం.వి.ఎస్. హరనాధరావు.
13. "అపురూప కళారూపాల విధ్వంసదృశ్యం 'యక్షగానము' (సమీక్షా వ్యాసం)"
    -డా॥కందిమళ్లసాంబశివరావు

**యూనిట్ V: విమర్శ**

14. తెలుగు సాహిత్య విమర్శ - పరిచయం
15. విమర్శ-స్వరూప స్వభావాలు; ఉత్తమ విమర్శకుడు-లక్షణాలు

Scanned with OKEN Scanner

## బి.ఏ., బి.కాం., బి.యస్‌సి., తదితర ప్రోగ్రాములు
## అంశం: జనరల్ తెలుగు సెమిస్టర్-3
## కోర్సు-3 : సృజనాత్మక రచన

యూనిట్ల సంఖ్య:5 పీరియడ్ల సంఖ్య:60

✦ అభ్యసన ఫలితాలు:-

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు.

2. విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజికవ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశాలైన 'వర్ణం-పదం-వాక్యా'ల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, వాగ్రూప-లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.

3. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. రచనా, భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు.

4. ప్రాచీన పద్యరచనతో పాటు ఆధునిక కవిత, కథ, వ్యాసం, మొదలైన సాహిత్యప్రక్రియల నిర్మాణాలకు సంబంధించిన సిద్ధాంతవిషయాలను నేర్పడంతో పాటు వారిలో రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.

5. సృజన రంగం, ప్రసారమాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.

6. అనువాద రంగంలో నైపుణ్యం సంపాదించగలరు.



Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

## పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I: వ్యక్తీకరణ నైపుణ్యాలు**

1. భాష–ప్రాథమికాంశాలు: భాష–నిర్వచనం, లక్షణాలు, అవశ్యకత, ప్రయోజనాలు
2. వర్ణం–పదం–వాక్యం', వాక్య లక్షణాలు, సామాన్య–సంయుక్త–సంశ్లిష్టవాక్యాలు
3. భాషా నిర్మాణంలో 'వర్ణం–పదం–వాక్యం' ప్రాధాన్యత

**యూనిట్–II సృజనాత్మక రచన**

4. కవితా రచన : ఉత్తమ కవిత – లక్షణాలు
5. కథారచన : ఉత్తమ కథ – లక్షణాలు
6. వ్యాస రచన : ఉత్తమ వ్యాసం–లక్షణాలు

**యూనిట్–III: అనువాద రచన**

7. అనువాదం–నిర్వచనం, అనువాద పద్ధతులు,
8. అనువాద సమస్యలు–భౌగోళిక,భాషా,సాంస్కృతిక సమస్యలు, పరిష్కారాలు
9. అభ్యాసము : ఆంగ్లం నుండి తెలుగుకు, తెలుగు నుండి ఆంగ్లానికి ఒక పేరాను అనువదించడం

**యూనిట్ IV మాధ్యమాలకు రచన–1 (ముద్రణామాధ్యమం/ప్రింట్ మీడియా)**

10. ముద్రణామాధ్యమం (అచ్చుమాధ్యమం) : పరిచయం, పరిధి, వికాసం
11. వివిధ రకాల పత్రికలు–పరిశీలన, పత్రికాభాష, శైలి, వైవిధ్యం
12. పత్రికా రచన : వార్తా రచన, సంపాదకీయాలు, సమీక్షలు–అవగాహన

**యూనిట్ V మాధ్యమాలకు రచన–2 (ప్రసార మాధ్యమం/ఎలక్ట్రానిక్ మీడియా)**

13. ప్రసారమాధ్యమాలు : నిర్వచనం, రకాలు, విస్తృతి, ప్రయోజనాలు
14. శ్రవణ మాధ్యమాలు – రచన: రేడియో రచన, ప్రసంగాలు, నాటికలు, ప్రసార సమాచారం
15. దృశ్యమాధ్యమాలు – రచన: వ్యాఖ్యానం (యాంకరింగ్), టెలివిజన్ రచన



Scanned with OKEN Scanner

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-1

## కోర్సు-1 : ప్రాచీన కవితా పరిచయం

యూనిట్ల సంఖ్య:5 పీరియడ్ల సంఖ్య:75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగుజాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన తెలుగు పద్యకవిత్వం వికాసం చెందిన విధానాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.
2. మార్గకవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేసుకుంటారు. శివకవుల కాలంనాటి మత,ధార్మిక పరిస్థితులను, భాషావిశేషాలను గ్రహించగలరు.
3. తిక్కన మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ, అందులోని కావ్యశిల్పం ద్వారా రసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోని సందేశాన్ని గ్రహిస్తూ, గ్రాంథికభాష రూపుదిద్దుకున్న క్రమాన్ని గుర్తించగలరు.
4. మార్గకవిత ప్రబంధప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని తెలుసుకుంటారు. ప్రబంధయుగ విశిష్టతను, అల్లసాని కవితలోని జిగిబిగిని ఆస్వాదించగలరు. కావ్యవస్తువులో కాలానుగుణంగా వచ్చిన మార్పులు గ్రహించగలరు.
5. పోతన భాగవత విశిష్టతను, భక్తితత్వాన్ని అర్థం చేసుకోగలరు. మొల్ల రామాయణంలోని కవితా చమత్కారాన్ని, కావ్యేతిహాస ప్రక్రియా విశిష్టతను, శబ్దసౌందర్యాన్ని గ్రహించగలరు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I :**

బెజ్జమహాదేవి కథ - పాల్కురికి సోమన

(బసవపురాణం - తృతీయాశ్వాసం - 151 వ పుట నుండి - 160 వ పుట వరకు)

('మఱియును విను బెజ్జమహాదేవియనంగ.... యమ్మవ్వయను నామమయ్యె వెండియును')

**యూనిట్-II :**

నాడీజంఘోపాఖ్యానం- తిక్కన

(ఆంధ్రమహాభారతం - శాంతి పర్వం- తృతీయశ్వాసం)

"మఱునాడు నదీనందనుం గొలిచియుండి ధర్మనందనుడు....(472వ పద్యం) నుండి ....

....భీష్ముడు భీమాగ్రజునకుం జెప్పె.(528 వచనం) వరకు

**యూనిట్-III :**

ప్రహ్లాద చరిత్రము - బమ్మెర పోతన (ఆంధ్రమహాభాగవతం - సప్తమస్కంధం)

(115వ పద్యం "తన యందు..... నుండి

185వ పద్యం...జనకద్రోహిన్ మహింగంటిరే" వరకు)

**యూనిట్-IV:**

వరూధినీ ప్రవరులు - అల్లసాని పెద్దన

(స్వారోచిష మనుసంభవము - ద్వితీయాశ్వాసం)

(3వ పద్యం "అటఁజని కాంచె..... నుండి....77వ వచనం....

నిత్యకృత్య సత్కర్మకలాపంబు నిర్వర్తించె" వరకు)

**యూనిట్-V:**

ఆశోకవనంలో జానకి - మొల్ల (రామాయణము - సుందరకాండము)

"హనుమంతుడు రాముని కుశలవార్తను సీతకు విన్నవించుట"

(90 వ పద్యం-తనకు దిక్కులేమిఁ దలపోసి దుఃఖింప, పవనసుతుడు మనుజ భాష పలికె.... నుండి 123వ పద్యం... నిజంబు నమ్ముమా!" వరకు)

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-2

## కోర్సు-2 : ఆధునిక కవితా పరిచయం

యూనిట్ల సంఖ్య:5 పీరియడ్ల సంఖ్య:75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగుకవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.
2. దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ,మానవతావాదం మొదలైన భావాలను పెంపొందించుకోగలరు.
3. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకోగలరు.
4. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందగలరు.
5. ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహించగలరు. శిల్పంలో స్వేచ్ఛను, భావప్రకటనలో వచ్చిన మార్పులను, సమాజానికి భాష దగ్గర కావడాన్ని అవగాహన చేసుకోగలరు.

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I :**

జన్మభూమి (గేయం) – రాయప్రోలు సుబ్బారావు

**యూనిట్–II :**

వేమన నీతి – వేమన పద్యాలు

(1వ పద్యం నుండి 30వ పద్యం వరకు) – 30 పద్యాలు

**యూనిట్–III :**

గబ్బిలం – గుర్రం జాషువా

గబ్బిలం–మొదటిభాగం–మొదటిపద్యం–"చిక్కిన కాసుచే....

..... 40వ పద్యం 'నీయౌదార్యగుణంబు...పుణ్యాంగనా!" వరకు

**యూనిట్–IV:**

భిక్షువర్షీయసీ (కవితా ఖండిక) – శ్రీరంగం శ్రీనివాసరావు (మహాప్రస్థానం నుండి)

**యూనిట్–V:**

అమృతం కురిసిన రాత్రి (కవితా ఖండిక) – దేవరకొండ బాలగంగాధర తిలక్

('అమృతం కురిసిన రాత్రి' లోని 82వ పుట నుండి 83వ పుట వరకు)

ప్రచురణ. విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

బి.ఏ., తదితర ప్రోగ్రాములు

అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-3

## కోర్సు-3 : ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర

యూనిట్ల సంఖ్య: 5

పీరియడ్ల సంఖ్య: 75

❖ అభ్యసన ఫలితాలు:-

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగువారి చరిత్రలో భాగమైన తెలుగు సాహిత్యచరిత్ర, చిరకాలంగా తెలుగువారు ఆచరిస్తున్న సంస్కృతిలో ఎలా అంతర్భాగమైందో తెలుసుకోగలరు.
2. తెలుగుసాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పొందుతారు.
3. తెలుగులో ఉన్న రెండు సాహిత్య సంప్రదాయాలైన మౌఖిక, లిఖిత రూపాలను గుర్తిస్తారు. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేసుకుంటారు.
4. కవులు తమ సృజనాత్మకత ద్వారా సృష్టించిన సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పొందగలరు.
5. ఆయా శాస్త్రాలలో కృషిచేసే వారికి ఆ రంగంలో విషయజ్ఞానం ఎలా అవసరమో తెలుసుకోగలరు. తెలుగుసాహిత్యంలో కృషిచేసే వారికి తెలుగులో పాండిత్యం అవసరమని గ్రహిస్తారు.
6. కవులు, రచయితలు వాడిన సృజనాత్మక భాషను పరిచయం చేయడం ద్వారా విద్యార్థులు తమ కళావసరాలు తీర్చుకోగలరు.

Scanned with OKEN Scanner

## పాఠ్య ప్రణాళిక

### యూనిట్–I : ప్రాఙ్నన్నయ యుగం

1. వాఙ్మయం–సారస్వతం–సాహిత్యం, సాహిత్య అధ్యయన పద్ధతులు
2. సాహిత్య చరిత్ర–యుగ విభజన, 'చరిత్ర–సంస్కృతి–సమాజం–సాహిత్యం'–సంబంధాలు
3. ప్రాఙ్నన్నయ యుగం – భాషా సాహిత్యాలు

### యూనిట్–II : అనువాదయుగం

4. నన్నయ మహాభారత రచన; నన్నయ కవితారీతులు; నన్నయ భారతాంధ్రీకరణ పద్ధతి
5. శివకవియుగంలోని దేశికవిత్వోద్యమం–నన్నెచోడుడు, పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు
6. మార్గ–దేశి భేదాలు; దేశి కవిత్వోద్యమం; పండితత్రయం

### యూనిట్–III: కావ్య–పురాణయుగం

7. తిక్కన మహాభారత రచన; తిక్కన కవితాశిల్పం
8. ఎఱ్ఱన భారతారణ్యపర్వ శేష రచన; ఎఱ్ఱన సూక్తివైచిత్రి
9. నాచన సోమన–ఉత్తర హరివంశం; శ్రీనాథుని కృతులు–సమీక్ష;
   పోతన–భాగవత పురాణ రచన

### యూనిట్–IV: ప్రబంధయుగం

10. ప్రబంధ లక్షణాలు; శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజ కవులు–కృతులు–సమీక్ష
11. ఆముక్తమాల్యద–ప్రబంధలక్షణాలు–సమన్వయం
12. మనుచరిత్ర, వసుచరిత్ర – ప్రబంధ లక్షణాలు–సమన్వయం

### యూనిట–V: దక్షిణాంధ్రయుగం

13. పదసాహిత్యం, శతకసాహిత్యం, వచనసాహిత్యం, యక్షగానాలు
14. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం; రఘునాథనాయకుడు–కృతులు–సమీక్ష
15. దక్షిణాంధ్రయుగ ప్రసిద్ధ కవులు–కృతులు–సమీక్ష

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

బి.ఏ., తదితర ప్రోగ్రాములు

అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-4

## కోర్సు-4 : ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర

యూనిట్ల సంఖ్య:5 పీరియడ్ల సంఖ్య:75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాష ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగుసాహిత్య స్వరూప స్వభావాలను తెలుసుకోగలరు.
2. సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించిందీ గ్రహిస్తారు.
3. ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడంద్వారా, సమాజంపై సాహిత్య ప్రభావాన్ని తెలుసుకోగలరు.
4. మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావవిప్లవాన్ని అవగాహన చేసుకోగలరు.
5. సమకాలీన ఆధునిక కవితాధోరణులను అవగాహన చేసుకోవడం ద్వారా, అస్తిత్వవాదాలపట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకోగలరు.

Scanned with OKEN Scanner

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I: ఆధునిక కవిత్వం-ఆవిర్భావ వికాసాలు**

1. ఆధునిక కవిత్వలక్షణాలు; ఆధునిక కవిత్వంలో ఉద్యమాలు, వాదాలు, ధోరణులు
2. ఆధునిక కవిత్వ ప్రక్రియలు
3. ఆధునిక తెలుగు సాహిత్య దీపధారులు-వీరేశలింగం, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు

**యూనిట్-II: భావకవిత్వం**

4. భావకవిత్వం-నిర్వచనం, లక్షణాలు, భావకవితా శాఖలు
5. భావకవులకు మార్గదర్శి-రాయప్రోలు సుబ్బారావు; భావకవితాపితామహుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి
6. ప్రసిద్ధ భావకవులు, కృతులు-సమీక్ష.

**యూనిట్-III: అభ్యుదయ, విప్లవ కవిత్వాలు**

7. అభ్యుదయ కవిత్వం- నిర్వచనం, అంతర్జాతీయ పరిణామాలు, నేపథ్యం;మార్క్సిజం ప్రభావం.
8. శ్రీశ్రీ-మహాప్రస్థానం; ప్రసిద్ధ అభ్యుదయ కవులు-కృతులు-సమీక్ష.
9. తెలంగాణా పోరాట కవిత్వం, విప్లవకవిత్వం

**యూనిట్-IV: వచన కవిత్వం**

10. వచన కవిత్వం-ఆవిర్భావ, వికాసాలు
11. నవ్యసంప్రదాయ కవిత్వం-స్వరూప స్వభావాలు, చరిత్ర
12. నయాగరా, చేతనావర్త, అనుభూతి కవులు-కృతులు-సమీక్ష

**యూనిట్-V: సమకాలీన ఆధునిక కవితా ధోరణులు**

13. స్త్రీవాదకవిత్వం-నేపథ్యం, [illegible]
14. ప్రసిద్ధ స్త్రీవాద కవయిత్రులు-రచనలు
15. దళితవాదం, మైనార్టీవాదం, ప్రాంతీయవాదం

Scanned with OKEN Scanner
Scanned with OKEN Scanner

బి.ఏ., తదితర ప్రోగ్రాములు

అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-4

కోర్సు-5 : తెలుగు సాహిత్య విమర్శ

యూనిట్ల సంఖ్య:5 పీరియడ్ల సంఖ్య:75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. కళలు, సాహిత్యం ఎలా పుడుతున్నాయో గుర్తిస్తూ, కళల్లోని రకాలను, కవిత్వం యొక్క ప్రత్యేకత ను గ్రహిస్తారు.
2. కావ్య స్వరూపాన్ని; ప్రాచీన, ఆధునిక కవుల అభిప్రాయాలను అవగాహన చేసుకుంటారు.
3. కావ్యహేతువులను, కావ్య ప్రయోజనాలను, కావ్యభేదాలను గుర్తించడం ద్వారా సాహిత్యం ఎందుకోసమో విశ్లేషించగలుగుతారు.
4. రససూత్రాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా కళాభిరుచిని పొందుతారు.
5. ధ్వని స్వరూపాన్ని గ్రహించడం ద్వారా కావ్యానందాన్ని ఆస్వాదిస్తారు.
6. కావ్యలక్షణాలను సంప్రదాయ పద్ధతిలో విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం ద్వారా సంప్రదాయసాహిత్యంలోని విశిష్టతను గ్రహిస్తారు.

Scanned with OKEN Scanner

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I: 'కళలు' - కావ్యము / కవిత్వము**

1. కళ-ఉత్పత్తి-భిన్న వాదాలు; దృశ్య-శ్రవ్యకళలు, లలితకళలు, లలితకళల్లో కవిత్వస్థానం
2. కావ్యం-కవి; కావ్య నిర్వచనాలు-ప్రాచ్యులు, పాశ్చాత్యులు
3. కావ్యం/కవిత్వం-ప్రాచీన, ఆధునిక తెలుగు కవుల అభిప్రాయాలు

**యూనిట్-II: కావ్యహేతువులు, కావ్యప్రయోజనాలు, కావ్యభేదాలు**

4. కావ్యహేతువులు - ప్రతిభ, వ్యుత్పత్తి-అభ్యాసము-సమగ్ర విశ్లేషణ
5. కావ్యప్రయోజనాలు-ప్రాచీన, ఆధునిక దృక్పథాలు
6. కావ్యభేదాలు

**యూనిట్-III: రసతత్త్వం**

7. రససూత్రము-విభావ, అనుభావ, సాత్త్విక, సంచారీ భావాలు
8. రసోత్పత్తి వాదాలు (రసనిష్పత్తి)-భట్టలోల్లటుడు, భట్టనాయకుడు, శ్రీశంకుకుడు, అభినవగుప్తుడు
9. రససంఖ్య; రస సమీకరణ వాదాలు/ రసైకత్వం

**యూనిట్-IV: ధ్వని**

10. ధ్వని : ధ్వని స్వరూపం, ధ్వని నిర్వచనం, ధ్వని సిద్ధాంతం, ధ్వనికావ్య లక్షణం
11. అభిధ, లక్షణ, వ్యంజన
12. ధ్వని భేదాలు

**యూనిట్-V: సంప్రదాయసాహిత్యం-విమర్శాపద్ధతులు**

13. సాహిత్య విమర్శ-మౌలికాంశాలు, ప్రయోజనాలు
14. సాహిత్య విమర్శ- సంప్రదాయ విమర్శాపద్ధతులు
15. విమర్శా వ్యాసం - (తిక్కన తెరువులు) ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
    (మూ. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు - పుట 56 నుండి 60 వరకు)

Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు  సెమిస్టర్-5

## 6-C మాధ్యమాలకు రచన

పీరియడ్లు : 75  క్రెడిట్లు : 4  మొత్తం మార్కులు : 75

◆ అభ్యసన ఫలితాలు

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. మాధ్యమాల్లోని విస్తృతి, ప్రయోజనాలపై అవగాహన
2. పత్రికా సంపాదకులుగా వివిధ రకాల రచనాంశాల్లో రాణించగలగడం
3. ముద్రణ, ప్రసారమాధ్యమ రంగాల్లోని అవకాశాలను, ప్రాధాన్యాన్ని గమనించడం
4. ప్రసార మాధ్యమాల్లోని రచనల తీరుతెన్నులను గుర్తించడం
5. ప్రసారమాధ్యమాలకు రచనలు చేసే నైపుణ్యాన్ని సంపాదించగలగడం.

◆ పాఠ్యప్రణాళిక  (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు: 15)

**యూనిట్-I:** 'మాధ్యమాలు'-పరిచయం  10 పీరియడ్లు

'మాధ్యమాలు'-నిర్వచనం, రకాలు; మాధ్యమాల్లో భాషా ప్రయోగం

మాధ్యమాల విస్తృతి, ప్రాధాన్యత; మాధ్యమాలు-చట్టాలు; మాధ్యమాలు-ఉపాధి అవకాశాలు

**యూనిట్-II:** ముద్రణామాధ్యమం-పరిచయం  10 పీరియడ్లు

వివిధ రకాల పత్రికలు - పరిశీలన

పత్రికా భాష-శైలి, వైవిధ్యం; పత్రికారచన- భాషాపరమైన మెళకువలు

**యూనిట్-III:** ముద్రణా మాధ్యమం-నైపుణ్యాభివృద్ధి  15 పీరియడ్లు

పత్రికలు- వార్తా రచన; శీర్షికా రచన; వార్తల సంక్షిప్తీకరణ, విపులీకరణ; సంపాదకీయాలు;

పుస్తక సమీక్షలు, ఇంటర్వ్యూలు, నివేదికలు, ప్రకటనలు, కరపత్రాల రచన; విరామ చిహ్నాలు-అవగాహన

**యూనిట్-IV:** ప్రసార మాధ్యమం -పరిచయం  10 పీరియడ్లు

ప్రసార మాధ్యమాలు-విస్తృతి, ప్రయోజనాలు

ప్రసారమాధ్యమాల్లో కార్యక్రమాల నిర్వహణ-తీరుతెన్నులు

ప్రసార మాధ్యమాల్లోని వివిధ రచనలు- పరిశీలన, అవగాహన

**యూనిట్-V** ప్రసార మాధ్యమం-నైపుణ్యాభివృద్ధి  15 పీరియడ్లు

స్క్రిప్ట్ రచన, కెమెరా రచన, డ్రాఫ్టు రచన, వార్తా రచనా విధానాలు

వాణిజ్య ప్రకటనలు, ఇంటర్వ్యూలు, ప్రత్యక్షప్రసారాలు, డాక్యుమెంటరీలు-రచనా విధానాలు

రేడియో రచన, టెలివిజన్ రచన, డిజిటల్ వేదికలు -రచనా విధానం



Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner

### బి.ఏ., తదితర ప్రోగ్రాములు

### అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-5

### 7-C అనువాదం

పీరియడ్లు : 75 | క్రెడిట్లు : 4 | మొత్తం మార్కులు : 75

◆ **అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషాతత్వాన్ని, ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, అనువాద అవసరాన్ని తెలుసుకోవడం
2. అనువాదకుని లక్షణాలను గూర్చి అవగాహన
3. అనువాదరంగంలో నైపుణ్యాన్ని సంపాదించగలగడం
4. భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకునే మార్గాలను తెలుసుకోగలగడం
5. అనువాదవృత్తిలో స్థిరపడడానికి అవసరమయ్యే నైపుణ్యాలను, సృజన-ప్రసారమాధ్యమరంగాల్లో ఉపాధి అవకాశాలను గురించి తెలుసుకోగలగడం.

◆ **పాఠ్యప్రణాళిక** (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు:15)

**యూనిట్-I** అనువాదం — 10 పీరియడ్లు

అనువాదం-నిర్వచనం, స్వరూప స్వభావాలు; అనువాదం-ఆవశ్యకత

అనువాద ప్రమాణాలు; అనువాదం శాస్త్రమా? కళా?

వివిధ రకాల అనువాదాలు (మూలవిధేయానువాదం,స్వేచ్ఛానువాదం, నుడికారపు అనువాదం, యాంత్రిక అనువాదం)

**యూనిట్-II** అనువాదకుడు — 10 పీరియడ్లు

అనువాదకుడు-లక్షణాలు, రకాలు; అనువాద సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు

తెలుగులో ప్రసిద్ధ అనువాద గ్రంథాలు, వాటి అనువాదకులు-సమీక్ష.

**యూనిట్-III** వ్యావహారిక భాషలో అనువాద ప్రాధాన్యం — 15 పీరియడ్లు

గ్రాంథిక, వ్యావహారిక భాషోద్యమాలు-నేపథ్యం

వ్యావహారిక భాషోద్యమానికి గిడుగు, గురజాడల కృషి

అనువాదంలో వ్యావహారిక భాష-ప్రమాణీకరణ విధానాలు

**యూనిట్-IV** అధికారభాషగా తెలుగు-అనువాద ప్రాధాన్యం — 15 పీరియడ్లు

మాతృభాష, పాలనాభాష, అధికారభాషగా తెలుగు-రాష్ట్ర పాలనా యంత్రాంగంలో జరిగిన, జరుగుతున్న కృషి

తెలుగు అనువాదం-"అధికారపత్రాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలు,ఉత్తరాలు"

**యూనిట్-V** అనువాద రచన-ఆవశ్యకత — 10 పీరియడ్లు

ప్రపంచీకరణ నేపథ్యంలో అనువాదాల ప్రాధాన్యం

విద్యార్థులను వివిధ రంగాల్లో అనువాదకులుగా రాణించడానికి అవసరమయ్యే సూచనలు

భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకునే మార్గాలు



Scanned with OKEN Scanner

Scanned with OKEN Scanner